క్లుప్తంగా

దుప్పట్ల వితరణ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్: ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీలో బెహరా మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. విజయనగరానికి చెందిన మామిడిపాక జగన్మోహనరావు తన కుమారుడి వివాహం సందర్భంగా 70 దుప్పట్లు అందజేశారు. నూతన సంవత్సర వేడుక సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జగన్మోహనరావు, శారద, శ్యామసుందరరావు, వారాణాసి గోపి, బలభద్రుని శేఖర్, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

మహోన్నతం 'వివేక చూడామణి'


వక్తను సత్కరిస్తున్న మందిర సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: వివేక చూడామణి ఎంతో గొప్పది, ఆత్మతత్త్వం గలదని నిష్టల నర్సింహమూర్తి అన్నారు. ఉపనిషన్మందిరంలో వివేకచూడామణి గ్రంథంలోని 74 నుంచి 77 శ్లోకాల సారాంశాన్ని ఆదివారం వివరించారు. విషయ సాధనకు వివేచనతో ఎలా వ్యవహరించాలో వివరించారు. కార్యక్రమంలో మందిర నిర్వాహకులు సనపల నారాయణమూర్తి, విశ్వేశ్వరరావు, బాబూరావు, కామేశ్వరరావు, నాగేశ్వరరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం పార్లమెంట్ బీజేపీ అధ్యక్షునిగా బిర్లంగి


ఉమామహేశ్వరరావును అభినందిస్తున్న పార్టీ నాయకులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం పార్లమెంట్ బీజేపీ అధ్యక్షునిగా బిర్లంగి ఉమామహేశ్వరరావు నియామకమయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర ఏపీ చీఫ్ సోము వీర్రాజు ఉత్తర్వులు వెలువరించారు. ఈయన ఇప్పటి వరకు పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఈయనతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన అట్టాడ రవిబాబ్జీలను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, జిల్లా నాయకులు ఆదివారం అభినందించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీ.డీ.ఆర్.గాంధీ, సీనియర్ నేత సంపతిరావు నాగేశ్వరరావు, తమ్మినేని గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భక్తిగీతాలాపన


గీతాలాపన చేస్తున్న బృందం

శ్రీకాకుళం కల్చరల్: సేవ, శాంతితో నూతన ఉత్సాహాన్ని నింపుకోవాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా ప్రతినిధి డాక్టర్ కింజరాపు అమ్మన్నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక హోటల్లో నూతన సంవత్సర సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉంటే భయం, ద్వేషం రూపంలో శక్తిని కోల్పోతారని చెప్పారు. ప్రేమ వైపు శక్తిని ఉంచితే అది భయం, ద్వేషాలను దూరం చేస్తుందన్నారు. అనంతరం పెంకి నాగేశ్వరరావు, చౌదరి శ్రీనివాసరావు, జి.ఉమాదేవి భక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో డీడీసీ సభ్యులు వరదా వెంకట ఆనంద్, బి.వి.రవిశంకర్, సీనియర్ టీచర్లు వి.సుధారాణి, నంబాళ్ల కల్పన, దేసూళ సురేంద్ర, ఎస్.వి.ఎ.పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర క్రికెట్ పోటీలు ప్రారంభం

పొందూరు: పొందూరుకు చెందిన ఎన్ని జగదీష్, గోరు మోహన్‌ల జ్ఞాపకార్థం శ్రీరామనగర్ కాలనీ మైదానంలో కళామందిర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం తండ్యాం వైఎస్సార్‌సీపీ నాయకులు వడగా మోహనరావు ప్రారంభించారు. ఈ పోటీల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాకు చెందిన 45 జట్లు పాల్గొన్నాయి. మొదటి రోజు దళ్లవలసపై నరసాపురం, పొందూరుపై సిరిపురం, గుర్రాలపాలెంపై ఆర్‌సీహెచ్ అగ్రహారం గెలుపొందాయి.

నూతనోత్సాహం


శ్రీకాకుళం క్రైమ్: నూతన సంవత్సర సంబరాల్లో ఎస్పీ జి.ఆర్.రాధిక, సిబ్బంది


ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీలో కేక్ కట్ చేస్తున్న డైరెక్టర్ జగదీశ్వరరావు


జి.సిగడాం: విద్యార్థులతో కలిసి కోలాటం ఆడుతున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు


లావేరు: కేశవరాయునిపాలెం చర్చిలో గీతాలు ఆలపిస్తున్న క్రైస్తవులు

శ్రీకాకుళం క్రైమ్: నూతన సంవత్సరం సందర్భంగా ఆనందం వెల్లివిరిసింది. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి.ఆర్.రాధిక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మరింత ఉత్సాహంతో సిబ్బంది పనిచేయాలని ఆకాంక్షించారు.

- **ఎచ్చెర్ల క్యాంపస్:** శ్రీకాకుళం క్యాంపస్ ఎస్ఎం పురం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ)లో డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.
- **జి.సిగడాం:** మండల కేంద్రంలోని జి.సిగడాం ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు కోలాట ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఎంఈఓ అరసాడ రవి, ప్రధానోపాధ్యాయులు సీర రాము, బొడ్డేపల్లి రమణమూర్తి, మొయ్యి జనార్దనరావు, ఉరిటి కృష్ణారావు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మజ్జి మదన్‌మోహన్, రాజశేఖర్, పిట్టా అప్పారావు, దుంగ వీరయ్య, మక్క గంగేశ్వరి, అరుణ కుమారి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు.
- **లావేరు:** కేశవరాయునిపాలెం, లావేరు, సుభద్రాపురం, వెంకటాపురం, అదపాక, లింగాలవలస, పాతకుంకాం, కొత్తకుంకాం, మురపాక, చినమురపాక, గుమడాం, బెజ్జిపురం, తామాడ, బుడుమూరు గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
- **శ్రీకాకుళం కల్చరల్:** జిల్లా కేంద్రంలోని దైవశక్తి ప్రార్థనా మందిరంలో జరిగిన వేడుకల్లో ట్రాఫిక్ డీఎస్పీ పి.ప్రసాద్ పాల్గొని బహుమతులు అందజేశారు. అనంతరం క్వాయిర్ బృందం గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో రెవ. జాన్ జీవన్, రెవ.జె.కృపానందం పాల్గొన్నారు.
- **రణస్థలం:** అమ్మా ఫౌండేషన్ అనాథాశ్రమంలో పిల్లలకు పండ్లు, స్వీట్లను రణస్థలం పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది అందజేశారు.
- **శ్రీకాకుళం కల్చరల్:** పాతశ్రీకాకుళంలోని కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న అయ్యప్పస్వామి దేవాలయ ఆవరణలో చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కలెక్టర్ కుమార్తె మన్య కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు, నటుకుల మోహన్, బి.ఎం.ఎస్.పట్నాయక్, రాజు, ప్రసాద్, అప్పలనాయుడు, దీప్తి పాల్గొన్నారు.


శ్రీకాకుళం కల్చరల్: బహుమతులు అందిస్తున్న డీఎస్పీ ప్రసాద్


రణస్థలం: అమ్మా ఫౌండేషన్‌లో అనాథలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు


శ్రీకాకుళం కల్చరల్: కేక్ కట్‌చేస్తున్న కలెక్టర్ కుమార్తె మన్య

పండగలా పింఛన్ల పంపిణీ


శ్రీకాకుళం(పీఎన్‌కాలనీ): పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు


లావేరు:పెదలింగాలవలసలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏఎంసీ మాజీ డైరెక్టరు అప్పలనాయుడు


రణస్థలం:నారువలో పింఛన్లు పంపిణీ చేస్తున్న గ్రామ కన్వీనర్లు, వలంటీర్లు

లావేరు:

ప్రభుత్వం అందజేసే పింఛన్ రూ.2750కు పెంచడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఆదివారం లావేరు మండలం పెదలింగాలవలసలో సర్పంచ్ లుకలాపు యశోద, ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు, వెంకటాపురంలో సర్పంచ్ బొంతు అరుణ, వైఎస్సార్ సీపీ నాయకుడు బొంతు ఎల్లంనాయుడు, లావేటిపాలెంలో లావేరు–2 ఎంపీటీసీ ఇనపకుర్తి సతీష్, సచివాలయ కన్వీనర్ లంకలపల్లి భాస్కరరావు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్లు శనపతి రమణ, ఎల్.భాస్కరరావు, నాయకులు పతివాడ గురునాయుడు, జగదీష్, వలంటీర్లు పాల్గొన్నారు.

- **రణస్థలం:** మండలంలోని 28 సచివాలయాల పరిధిలో వైఎస్సార్ సీపీ కన్వీనర్ల ఆధ్వర్యంలో గ్రామ వలంటీర్లు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 90 శాతం మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ వి.ధనుంజయరావు తెలిపారు.

ఇంటి పట్టాతో సంఘంలో గౌరవం

గార : స్థలం పట్టా, సొంత ఇంటితో సంఘంలో గౌరవం పెరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఆదివారం మునసబుపేటకు చెందిన 30 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థల పట్టాలను అందజేశారు. సొంత ఇల్లు, సొంత స్థలమన్నది ఓ వరమని, వాటికి సహకరిస్తున్నది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్.వెంకటరావు, డీసీసీబీ డైరెక్టర్ గొండు కృష్ణమూర్తి స్వామి, కుమార్, చల్ల రమణ తదితరులు పాల్గొన్నారు.


పట్టాలను పంపిణీ చేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

వెండి కిరీటం వితరణ


వెండి కిరీటాన్ని వితరణ చేస్తున్న మన్మథరావు దంపతులు

నరసన్నపేట: స్థానిక పెద్దపేట రోడ్డులో గల సూర్యనారాయణ ఆలయానికి 450 గ్రాముల వెండి కిరీటాన్ని డోల మన్మథరావు దంపతులు వారి కుమారుడు పుట్టిరోజు సందర్భంగా వితరణ చేశారు. ఈ మేరకు ఆదివారం అర్చకుడు కృష్ణబాబుకు వెండి కిరీటాన్ని అందించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి కిరీటాన్ని సూర్యనారాయణ స్వామికి అలంకరించారు.

గోదారంగనాథునికి పుష్పాభిషేకం


నరసన్నపేటలోని గీతా మందిరంలో ధనుర్మాసం సందర్భంగా గోదారంగనాథ స్వామికి ఆదివారం పుష్పాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. -నరసన్నపేట

ముక్కోటి ఏకాదశికి సర్వం సిద్ధం

నరసన్నపేట: ధనుర్మాసంలో వచ్చే ముక్కోటి ఏకాదశి (సోమవారం)కి ఎంతో పవిత్రత ఉంది. ఈ సందర్భంగా ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనాలకు ఆదివారం సర్వం సిద్ధం చేశారు. నరసన్నపేటలోని వేంకటేశ్వరాలయంలో ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ ఈఓ శివకేశరావు మాట్లాడుతూ వేకువజాము 3 గంటల నుంచే ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తామన్నారు. సత్యవరంలో మారుతీ బ్రాహ్మణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏకాహం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే దేవాది, మాకివలసల్లో కూడా రామాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు.

నేడు ఉత్తర ద్వారదర్శనం

నరుబుజ్జిలి: ముక్కోటి ఏకాదశి సందర్భంగా రొట్టవలస వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి భక్తులకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మావుదూరి సుబ్రహ్మణ్యశర్మ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అనంతరం 108 ఘటాలతో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.


గార: మంత్రి ధర్మాన ప్రసాదరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, ఎస్పీ రాధిక, జేసీ నవీన్, డీఎస్పీ మహేంద్ర

శుభాకాంక్షల వెల్లువ

కొత్త సంవత్సరం సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారుల కార్యాలయాలు సందర్శకులతో కిటకిటలాడాయి. రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావును కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, ఎస్పీ జి.ఆర్.రాధిక, జాయింట్ కలెక్టర్ నవీన్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా మంత్రి ధర్మాన తన కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 2023లో అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారుల కార్యాలయాలు కూడా సందర్శకులతో కళకళలాడాయి.

– సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం న్యూకాలనీ: మంత్రి ధర్మానను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న ఎమ్మెస్సార్, పద్మావతి, అర్జున్


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్‌ను కలిసిన సంఘ నాయకులు, అభిమానులు


శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న డీఆర్వో ఎం.రాజేశ్వరి


అరసవల్లి: జెడ్పీసీఈఓ వెంకట్రామన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు


అరసవల్లి: ధర్మానకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆదిత్యాలయ ఈవో హరిసూర్యప్రకాష్, మండవల్లి రవి


గార: ఎంపీపీ రఘురామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు


లావేరు: ఎంపీపీ అమ్మాజమ్మ, జెడ్పీటీసీ సీతన్నాయుడు, ప్రత్యేకాహ్వానితుడు బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు


జి.సిగడాం : ఎస్.పి.ఆర్‌పురంలో మాజీ ఎమ్మెల్యే మీసాల నీలకంఠంనాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం


జి సిగడాం : నడిమివలసలో ఎంపీపీ మీసాల సత్యవతికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


ఎచ్చెర్ల క్యాంపస్: వీసీ నిమ్మ వెంకటరావుకు జ్ఞాపిక అందజేస్తున్న పాలక మండలి సభ్యులు


శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న డీపీఆర్వో కార్యాలయం సిబ్బంది